విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 01, ఏప్రిల్ 2024

పేదల పక్షపాతి తమ్మినేని రంగన్న : సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం చాయాపురం గ్రామానికి చెందిన దివంగత సీపీఐ నాయకులు తమ్మినేని రంగన్న పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని, జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)ని బలోపేతం చేస్తూనే మరోవైపు పేద ప్రజల హక్కుల కోసం రాజీ లేని పోరాటాలు నిర్వహించిన మహోన్నత వ్యక్తి అని అనంతపురం జిల్లా సీపీఐ కార్యదర్శి జాఫర్ అన్నారు. రంగన్న ఆరో వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ పేదల పక్షపాతిగా ప్రజల గుండెల్లో రంగన్న చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. పేదలందరికీ భూములు పంచాలని ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలని, రైతులు, కార్మికులు సమస్యలు పరిష్కరించాలని ఎన్నో ఉద్యమాలను నడిపిన వ్యక్తి రంగన్న అని పేర్కొన్నారు. ఆయన జీవితాన్ని పేదల కోసం అంకితం చేశారన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పేదలకు అండగా నిలిచిన రంగన్న యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందు రంగన్న స్వగ్రామం ఛాయాపురం గ్రామంలో ఆయన స్తూపం వద్ద నాయకులు ఘనంగా నివాళులర్పించారు. రంగన్న సేవలను త్యాగాలను పలువురు వక్తలు కొనియా డారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ రంగన్న కుమారుడు టి.రాజా, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, డాక్టర్ ఎర్రి స్వామి, గిరిజన సమైక్య రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, తాలూకా పార్టీ కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, సీపీఐ తాలూకా మాజీ కార్యదర్శి రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నారాయుడు, మల్ల రాముడు, పార్టీ జిల్లా నాయకులు సంగప్ప, పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్,మల్లేష్, సుల్తాన్, మల్లికార్జున, నారాయణమ్మ, రైతు సంఘం నాయకులు ప్రసాద్, విద్యార్థి సంఘం నాయకులు హారుణ్ రషీద్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి మాజీ నాయకులు నిరంజన్ గౌడ్, మంజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని రంగన్న పార్టీకి చేసిన సేవలు కొనియాడారు.

వైసీపీ హయాంలోనే రైతులకు అన్యాయం

విశాలాంధ్ర–బొమ్మనహాళ్: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని టీడీపీ నాయకులు సప్తగిరి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని ఉంతకల్లు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్సిక్స్ పథకాలను వివరిం చారు. ఇంటింటికి తిరుగుతూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కాలవ శ్రీనివాసులును గెలిపించాలని అన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోకివస్తే రైతులకు సబ్సిడీ పరికరాలు, పనిముట్లు, డ్రిప్స్ అందుతాయన్నారు. వైసీపీ హయాంలో రైతులకు జరిగిందేమి లేదని సబ్సిడీ కింద రైతులకు మేలు చేసిందేమి లేదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ శివరాజ్, మాజీ సర్పంచ్ సులేమాన్ మాజీ ఎంపిటిసి కించప్ప టీడీపీ నాయకులు మల్లన్న, దిలీప్, ప్రేమ్ కుమార్, ఖాసీం, జనసేన నాయకులు సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టును తనిఖీ చేసిన డీఎస్పీ

విశాలాంధ్ర–డి.హీరేహాళ్: మండల పరిధిలోని ఆంధ్ర సరిహద్దున ఉన్న ఓబుళాపురం చెక్‌పోస్టును ఆదివారం కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన చెక్‌పోస్టు వద్ద పలు రికార్డులను తనిఖీ చేసి, వాహనాల రాకపోకలను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో ఆయన వాహనాల తనిఖీల విషయంలో తీసుకోవాల్సిన విషయాల గురించి చెక్‌పోస్టు సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎవరైనా కర్ణాటక నుండి అక్రమంగా మద్యం, డబ్బులు తరలించినా అటువంటి వారిపై నిఘా ఉంచాలన్నారు. డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు చర్చకు వచ్చేనా..

విశాలాంధ్ర–శింగనమల: మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలు అనేకంగా పేరుకుపోయిన అధికారులు, ప్రజా ప్రతినిధులు సైతం సాధారణ సర్వసభ్య సమావేశాలలో చర్చించకపోవడం దారుణమని శింగనమల మండల కేంద్రంలో సోమవారం జరగబోయే సాధారణ సర్వసభ్య సమావేశంలోనైనా ప్రజలు ఎదుర్కొన్న పలు సమస్యలు ప్రస్తావనకు వచ్చేనా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. వేసవి ముంచుకొస్తున్న తరుణంలో మండల వ్యాప్తంగాకూలి పనులు లేక కూలీలు అల్లాడుతుంటే ఉపాధి పనులు కల్పించకుండా, క్షేత్ర సహాయకులు తమ అనుకూలు రుని మాత్రమే ఉపాధి పనులకు పంపిస్తూ, కూలీలకు తెలియపరచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, మండలంలో తాగునీటి ఎద్దడి తలెత్తిందని, రైతులు తమతమ సమస్యలతో సతమత మవుతున్నారని, మండల సర్వసభ్య సమావేశంలో ఇలాంటి సమస్యలనైనా ప్రస్తావనకు తీసుకు వస్తారో, లేదో వేచి చూడాల్సి ఉంది.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ కౌన్సిలర్

విశాలాంధ్ర–రాయదుర్గం రూరల్: రాయదుర్గం పట్టణం మున్సిపాలిటీ పరిధిలో 23 వ వార్డు కౌన్సిలర్ నాయకుల పద్మజ ఆదివారం టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. వార్డులోని వైసీపీ చెందిన 30 కుటుంబాల వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు కౌన్సిలర్ పద్మజతో పాటు, పార్టీలోకి చేరిన వారికి టీడీపీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు. జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ మంజునాథ గౌడ,టిడిపి నాయకులు జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో కాకర్ల రంగనాథ అండ్ బ్రదర్స్ చేరిక

విశాలాంధ్ర–తాడిపత్రి: పట్టణంలోని టైలర్స్ కాలనీకి చెందిన కాకర్ల రంగనాథ అండ్ బ్రదర్స్ ఆదివారం భారీ జన సంద్రోహంతో కలసి టీడీపీలో చేరారు. మొదటగా జెడ్.ఎన్ ఫంక్షన్ హాల్‌లో అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం జెడ్.ఎన్ ఫంక్షన్ హాల్ నుండి సంజీవ్ నగర్ ఫస్ట్ రోడ్డు మీదుగా జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటి వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా వచ్చిన కాకర్ల రంగనాథ అండ్ బ్రదర్స్‌ను సాదరంగా ఆహ్వానించారు.టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జెసి.అస్మిత్ రెడ్డి టీడీపీలో చేరిన వారికి టిడిపి పార్టీ కండువా కప్పారు. అనంతరం కాకర్ల రంగనాథ గృహము నందు విలేకరుల సమావేశంలో కాకర్ల రంగనాథ మాట్లాడుతూ జెసి కుటుంబం, తాము ఓకే కుటుంబీకులమన్నారు. ఈ కార్యక్రమంలో కాకర్ల రంగనాథ అండ్ బ్రదర్స్ అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర–రాప్తాడు: ఏపీ భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యమని మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి అన్నారు. రాప్తాడు మండలం బొమ్మేపర్తి పంచాయతీ లింగనపల్లి గ్రామంలో ఆదివారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. త్వరలో జరగనన్న ఎన్నికల్లో వైసీపీకి చరమగీతం పాడి పరిటాల సునీతను ఎమ్మెల్యేగా గెలిపించుకొని సీఎంగా చంద్రబాబును చేద్దామన్నారు. కార్యక్రమంలో మండలం కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, రాష్ట్ర,జిల్లా, పార్లమెంట్ ,మండల నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు మండలం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు నిలిపి వేయడంపై ఎన్నికల కమిషన్ పునరాలోచించాలి

- వృద్ధుల ఉసురు చంద్రబాబుకు తగులుతుంది
- ఉరవకొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర రెడ్డి

విశాలాంధ్ర–ఉరవకొండ: ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో క్షేత్రస్థాయిలో పథకాలు అందిస్తున్న వలంటీర్ల సేవలు నిలుపుదలపై ఎలక్షన్ కమిషన్ పునరాలోచించాలని ఉరవకొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఆది వారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ వలంటీర్లపై ఎలక్షన్ కమిషన్ ఆంక్షలు టీడీపీ నేతల కుట్రలో భాగమేనని ఆయన వెల్లడించారు. వలంటీర్ల సేవలు నిలుపుదల చేసేందుకు కుట్రలు చేసిన చంద్రబాబు అండ్ కోపై ఆయన మండిపడ్డారు. ఐదేళ్లుగా నిరాటంకంగా పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న నిలిపివేయడం దారుణమన్నారు. సిటిజన్స్ ఫర్ డెమాక్రసీ సంస్థ ముసుగులో చంద్రబాబు నిమ్మగడ్డ రమేష్ కుమార్ సాయంతో ఎన్నికల కమిషన్‌కు చంద్రబాబు ఫిర్యాదు చేయించారన్నారని ఆరోపించారు. వలంటీర్లు అంటే చంద్రబాబు అండ్ కో కు భయం పట్టుకుందన్నారు. అందుకే ఈసీ కి తప్పుడు ఫిర్యాదులు చేయించారని వెల్లడించారు. వారి సామాజిక సేవల వల్ల తమకు పుట్టగతులు ఉండవనే భయంతోనే ఈ చర్యలకు పూనుకున్నారని విమర్శించారు. వారి వత్తిడికి తలొగ్గి వలంటీర్లను సంక్షేమ పథకాలు పంపిణీ చేయకుండా ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకోవడం బాధాకరమన్నారు. చంద్రబాబు తీరుతో రాష్ట్రంలో బలౌతున్నది వలంటీర్లు కాదని, అవ్వాతాతలు, దివ్యాంగులన్నారు. వారి ఉసురు టీడీపీకి తప్పక తగుతుందన్నారు. ఇప్పటికైనా ఈసీ తన నిర్ణయాన్ని పునరాలోచన చేసి వృద్ధులు, వికలాంగులకు అవస్థలు లేకుండా చూడాలని రేపట్నుంచి వృద్ధులకు, దివ్యాంగులకు పింఛన్లు పంపిణీ చేసే విదంగా చూడాలని ఎన్నికల కమిషన్‌కు విశ్వేశ్వరరెడ్డి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు.

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర–పుట్లూరు: మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న శింగనమల నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ కి గ్రామం నందు నీటి సౌకర్యం లేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నోసార్లు ఎంతో మందికి వినతి చేసిన నీటి సమస్య పరిష్కారం చేయలేదని ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో బండారు శ్రావణిశ్రీ కి టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లినప్పుడు నీటి కొరతతో చాలా ఇబ్బందులు పడుతున్నామని గ్రామ ప్రజలు ముఖ్యంగా మహిళలు ఆవేదన వ్యక్తం చేశారని. ఈ సందర్భంగా ప్రజల సమస్యలకు బండారు శ్రావణి శ్రీ స్పందిస్తూ వైసిపి ప్రభుత్వం ఇసుకను అక్రమ రవాణా చేసి వేల కోట్ల రూపాయలు ఆదాయంగా మలుచుకున్నారే తప్ప,భూగర్భ జలాలు ఇంకి పోతున్న పట్టించుకోలేదని చంద్రబాబు ముఖ్యమంత్రి అవగానే గ్రామాల యందు ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసి, నీటి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు,ముంటిమడుగు కేశవరెడ్డి, కడవకల్లు గోవర్ధన్ రాజు, కులశేఖర్ రెడ్డి, బాల రంగయ్య, సుదర్శన్ నాయుడు, రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు నాయుడు, బ్రహ్మయ్య,తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు, మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర–శింగనమల: శింగనమల మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామానికి చెందిన రైతు పట్నం నగేష్ తోటకు నిప్పుపెట్టిన దుండగులను పోలీసులు గుర్తించి కఠినంగా శిక్షించాలని మాజీ న్యాయమూర్తి కిష్టప్ప డిమాండ్ చేశారు, ఆదివారం సాయంకాలం తోటను పరిశీలించి అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నపై కుట్రలు కుతంత్రాలతో ఆస్తిని నష్టం చేయడం తగదన్నారు. తోటకు నిప్పంటించడం వల్ల దాదాపుగా రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్టు ఆయన తెలిపారు. వర్గ పోరు వల్ల కురు బ కులస్తు లకు ఎక్కడ అన్యాయం జరిగినా ఎదుర్కొంటామన్నారు, ప్రభుత్వం స్పందించి రెవెన్యూ సిబ్బంది నష్టాలను అంచనా వేసి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు, చిట్రా నారాయణ స్వామి, బిల్లే నారాయణస్వామి, గుమ్మేపల్లి ఓబయ్య, బేళ్ళ వీరనారాయణ, కొండారెడ్డి, ధను, రైతు పట్నం నగేష్ రైతులు పాల్గొన్నారు.

జామియా రిసెప్షన్ హాల్ ప్రారంభం

విశాలాంధ్ర–యాడికి: యాడికి మండల కేంద్రంలోని కోన రోడ్డు నందుగల నూతన జామియా రిసెప్షన్ హాల్ను దాతల సహకారంతో ముస్లిం సోదరులు నిర్మించుకున్నారు. ఈ నూతన జామియా రిసెప్షన్ హాలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏపీ స్టేట్ ముత్తు వల్లి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.కె ఎండి షకిల్ షఫీ ముఖ్యఅతిథిగా పాల్గొని రిసెప్షన్ హాల్ను ప్రారంభించారు. అనంతరం ముస్లిం మతపెద్దలతో సమావేశాన్ని నిర్వహించి రిసెప్షన్ హాల్ గురించి చర్చిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేలా నిర్మించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ ఈ హాల్ నిర్మాణానికి దాతల సహకారం మసీదు పెద్దల సహకారంతో నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు పెద్దలు హల్దీ సులేమాన్, మాజీ ముత్తు వల్లి రహంతుల్లా, జామియా మసీద్ ముత్తువల్లి చిక్కేపల్లి ఫక్రుద్దీన్, వైస్ ముత్తు వల్లి మిదుతూరు రఫీ, సెక్రటరీ ఖాదర్ అలీ, జాయింట్ సెక్రటరీ హల్దీ హాజీ మస్తాన్, ట్రెజరర్ హల్దీ హాజీవలి, అనంతపురం వక్ఫ్ బోర్డు మెంబర్ హల్దీ అసిఫ్, జామియా మసీద్ ఇమామ్ సాబ్, ఉమర్ రాజా, యాడికి మండల ఖాజీ సలీం మాలిక్, జామియా మసీద్ ఈసీ మెంబర్లు, జమాత్ పెద్దలు పాల్గొన్నారు.

జోరుగా ప్రచార పర్వం

- సామాన్యుడిని ఆశీర్వదించండి
- శింగనమల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: నిరుపేద కుటుంబం నుంచి వచ్చి సామాన్య పార్టీ కార్యకర్తగా ఉన్న తనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా పెద్ద బాధ్యత అప్పగించారని తనను గెలిపించాలని ఎం.వీరాంజనేయులు కోరారు. గార్లదిన్నె మండలం ముకుందాపురం, యర్రగుంట్ల, కేకే తాండ, కొట్టాలపల్లి, కామలా పురం గ్రామాల్లో మన ఊరికి మన వీరా కార్య క్రమంలో భాగంగా వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్నోబుళేసు, మాజీ ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ పామిడి వీరాంజనేయులుతో కలసి ఆయన ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. గ్రామాల్లోని పార్టీ శ్రేణులు శాలువాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ, నిరుపేదను దీవించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలను అందజేస్తూ అభ్యర్థించారు. వీరాంజనేయులు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని వలంటీర్ల వ్యవస్థతో మన రాష్ట్రంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించి అగ్రగామిగా నిలిచిందన్నారు. సీఎం జగనన్నపై కక్షతో పేదలను ఇబ్బంది పెట్టేలా చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. వలంటీర్లపై ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయం వల్ల పెన్షన్ తీసుకునే అవ్వా, తాతలు, వికలాంగులు తీవ్రంగా ఇబ్బంది పడుతారని ఈసీ తన నిర్ణయాన్ని పునఃసమీక్షిస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేశారు. జగనన్న పరిపాలనలో ఇంటి దగ్గరికి సంక్షేమ పథకాలు అందించడం వల్ల చంద్రబాబు నాయుడు ఓటమి భయంతో ఇలాంటి నీచ పనులకు పాల్పడుతున్నారన్నారు. పేదల ఉసురు తగులుతుందన్నారు. ఇలాంటి ఘాతకానికి తలపడుతున్న టిడిపికి ఓటు వేసే ప్రసక్తే లేదని ప్రజలు చెబుతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో అసెంబ్లీ స్థానానికి తనకు, ఎంపీ అభ్యర్థి గా శంకర్ నారాయణకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ మరోసారి సీఎం అయితేనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు



విశాలాంధ్ర–ఉరవకొండ: రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వచ్చి జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఉరవకొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇంద్రా నగర్ కాలనీలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని చూసి మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ఏనాడూ పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, మరోసారి మోసపూరిత హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శించారు. వారి మాటలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మి మోస పోవద్దని సూచించారు. రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల తలరాతలను మార్చారని గుర్తుచేశారు. కార్యక్రమంలో బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, సర్పంచ్ లలిత, ఎంపీపీ నరసింహులు, జెడ్పిటిసి పార్వతమ్మ, మార్కెట్ చైర్మన్ సుశీలమ్మ ఉప సర్పంచ్ వన్నప్ప,అంజి, పీఏసీఎస్ చైర్మన్ వడ్ల షేక్షావలి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ మీరం బాష, మాజీ ఎంపిపిలు చంద్రమ్మ, ఏసీ ఎర్రిస్వామి, నాయకులు బసవరాజు, తిప్పయ్య, ఓబన్న, ఆసిఫ్,కో అప్షన్ పామిడి సలీమ్, ఎంపీటీసీ హొన్నూరు సాబ్, చేనేత నాయకులు చంగల మహేష్, ఎంసి నాగభూషణం, నిమ్మల రమణ, సాధు కుల్లాయి స్వామి, కాసుల అంజి, వీరితోపాటు మైనార్టీ నాయకులు, స్థానిక వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రాక్షస పాలన అంతమొందిండానికి కదిలిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర–పామిడి : వైసీపీ అరాచక పాలన ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, టీడీపీ నాయకులు అన్నారు. పామిడి మండలంలో పి.కొండాపురం గ్రామంలో టీడీపీ నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రంగస్వామి యాదవ్, మండ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ గుంతకల్లు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రివర్యులు గుమ్మనూరు జయరాంని టీడీపీ అధిష్టానం ప్రకటించిన సందర్భంగా ఆయన మొదటిసారిగా గుంతకల్లు నియోజకవర్గంకి వస్తున్న సందర్భంగా గుమ్మనూరు జయరాంకి ఘనస్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున ఆ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు పోతున్నట్టు తెలిపారు. ఎం.రామాంజనేయులు, మాజీ కౌన్సిలర్ మునగల ప్రసాద్, ఏపీ ఎమ్మార్పీఎస్ రాజు, దండోరా లాలప్ప, సుధీర్, సిద్దయ్య, కె. భాస్కర్, వై.రమేష్, ఎం.బాలరంగుడు, ఓబి, సుధాకర్ బాబు, కురువ నల్లప్ప, సంకల లక్ష్మన్న, జనసేన కార్యకర్తలు రవి, చిన్న, పాల్గొన్నారు.

ఉద్యోగాలు రావాలంటే చంద్రబాబు రావాలి..

విశాలాంధ్ర–బొమ్మనహాళ్: నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలని టీడీపీ నియోజకవర్గ యువ నాయకులు కాలవ భరత్ అన్నారు. ఆదివారం మండలం లోని కొళగానహళ్లి గ్రామంలో ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు ఉత్తుత్తి డీఎస్సీ వదిలి నిరుద్యోగులను జగన్రెడ్డి మోసగించాడని వ్యాఖ్యానించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తేనే ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బలరాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ కుమ్మరి మల్లికార్జున, మాజీ కన్వీనర్ చలపతి, టీడీపీ నాయకులు కొత్తపల్లి మహేంద్ర, సైకిల్షాప్ హనుమంతు, శ్యామలాదేవి కావలి రాము, సల్లాపురం బాబు, పయ్యావుల నాగరాజు, రవిచంద్రసాగర్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే చంద్రబాబు కృషి

విశాలాంధ్ర–ఆత్మకూరు: త్వరలో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ గెలిచి చంద్రబాబు సీఎం అవుతారని, ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తారని మండల ఇంచార్జి ధర్మవరపు బాలాజీ, పరిటాల సిద్దార్థ్ అన్నారు. మండలంలోని సిద్ధరాంపురం గ్రామంలో ఆదివారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టో, బి.సి డిక్లరేషన్ తోపాటు ఎన్డీఏ కూటమిలి ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమాలను, పథకాల కరపత్రాలను ఇంటింటా తిరుగుతూ పంపిణీ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతను గెలిపించి చంద్రబాబును సీఎం చేద్దామన్నారు. మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, గడిపూటి నారాయణస్వామి, మాజీ కన్వీనర్లు వెంకటనారాయణ, వేణుగోపాల్, శశాంక్ చౌదరి, బాల ఉజ్జనప్ప, అంకే ఆనంద, కందులు ఓబుళపతి, లక్ష్మీదేవమ్మ, చెన్నమ్మ, మంజుల, సరళ, హక్కులన్న ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు..

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: జిల్లాలో తాగునీటి సమస్యలు పరిష్కరించడానికి డ్రాట్ సెల్ (కమాండ్ కంట్రోల్ రూమ్)ను ఏర్పాటు చేయడమైనదని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ బాష ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఎదురైతే కంట్రోల్ రూమ్ నంబర్లు : 08554-275892, 9390078329కు సమస్యలు తెలుపవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవలసినదిగా ఆయన కోరారు.

ఎన్నికల్లో టీడీపీని గెలిపించండి

విశాలాంధ్ర–ఉరవకొండ : వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపిం చాలని ఉరవకొండ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ అన్నారు. ఆదివారం ఉరవకొండ పట్టణంలో బ్రాహ్మణ, తలారి, మాల వీధిలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, తెలుగు మహిళలతో కలిసి ఇంటింటికి వెళ్లి టిడిపి మినీ మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

కడుపునొప్పి తాళలేక విద్యార్థిని ఆత్మహత్య

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని వైయస్సార్ కాలనీలో నివాసముంటున్న చింతా చిదంబరయ్య కుమార్తె చింత రాజేశ్వరి (21) ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సందర్భంగా తండ్రి చిదంబరయ్య, తల్లి శారద మాట్లాడుతూ మా కుమార్తె చింతా రాజేశ్వరి గత కొన్ని ఏళ్లుగా కడుపునొప్పితో బాధపడుతూ ఉండేదని, వివిధ ఆసుపత్రులలో వైద్య చికిత్సలు అందించిన ఫలితం లేదని తెలిపారు. శనివారం అర్ధరాత్రి సమయంలో తాను మా ఇంట్లోనే ఉరి వేసుకొని మరణించడం జరిగిందని, ఉదయాన్నే లేచి చూచేసరికి నా కుమార్తె చనిపోవడం ఎంతో బాధను కలిగించిందని తెలిపారు. హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు వారు తెలిపారు. మా కుమార్తె పుట్టపర్తి లోని సంస్కృతి ఇంజనీరింగ్ కాలేజీలో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతోందని తెలిపారు. తాను కూలి మగ్గం నేర్చుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నానని తెలిపారు. నా కుమార్తె ఇంతటి దారుణానికి పాల్పడుతుందని అనుకోలేదని వారు తెలిపారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ప్రకారంగా టూటౌన్ పోలీసు లకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పేద ప్రజలకు సేవ చేయడంలోనే సంతృప్తి : లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజలకు సేవ చేయడంలోనే ఎంతో సంతృప్తి ఉందని లైన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గూడూరు మోహన్ దాస్, జి రాజగోపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ ఉచిత కంటి చికిత్స శిబిరమును వారు నిర్వహించారు. ఈ కార్యక్రమం లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు వెంకటస్వామి, క్లబ్బు చార్టర్ మెంబర్ పళ్లెం వేణుగోపాల్ నేతృత్వంలో జరిగింది. అనంతరం గూడూరు మోహన్ దాస్, రాజగోపాల్, పళ్లెం వేణుగోపాల్ తదితరులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ 2002 సెప్టెంబర్ 16వ తేదీన ధర్మవరం పట్టణంలో ఏర్పాటు అయిందని, అప్పటినుండి ఇప్పటివరకు దాదాపు 60 వేల మంది పేద ప్రజలకు కంటి ఆపరేషన్లను చేయించి ఉచిత అద్దాల పంపిణీ కార్యక్రమాలు కూడా తాము చేపట్టడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. పట్టణంలోని ఎర్రగుంట లో గల లయన్స్ క్లబ్ ఆసుపత్రిలో ప్రతిరోజు ఉచిత కంటి చెకప్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని, శుక్రవారం, ఆదివారం అర్హత గల వారందరికీ ఉచిత ఆపరేషన్ కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో కంటికి లెన్స్ కూడా వేయడం జరుగుతోందని తెలిపారు. ఈ శిబిరానికి క్యాంపు దాతగా నారాయణరెడ్డి వీరి భార్య కీర్తిశేషులు ఇంటూరి సరోజమ్మ జ్ఞాపకార్థం కుమారుడు పురుషోత్తం రెడ్డి వారు వ్యవహరించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారిని లైన్స్ క్లబ్ కమిటీ ఘనంగా సత్కరించింది. ఈ శిబిరంలో మొత్తం 57 మందికి డాక్టర్ నాగేంద్ర కంటి వైద్య చికిత్సలు అందించగా, అందులో 32 మందికి కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందని, వీరందరికీ ఉచిత కంటి ఆపరేషన్లతో పాటు ఉచిత అద్దాల పంపిణీ కార్యక్రమం కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి వేణుగోపాలాచార్యులు, రాధాకృష్ణ ,ఉట్టి శివప్రసాద్, ముక్తాపురం కృష్ణ, రమేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పల్లె

విశాలాంధ్ర-కొత్తచెరువు: మృతుని కుటుంబాన్ని పరామ ర్శించిన మాజీ మంత్రిపల్లె రఘు నాథ్ రెడ్డి. మండలం పరిధిలోని గుంటిపల్లికి చెందిన లెక్కల పెద్ద సుబ్బన్న అనారోగ్య కారణంగా మరణించడంతో ఆదివారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆ గ్రామానికి వెళ్లి పార్థివదేహాన్ని సంద ర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఏ కష్టం వచ్చినా మీకు అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడం చాలా బాధాకరమని అయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, టౌన్ కన్వీనర వలిపి శ్రీనివాసులు, సుధాకర్, వెంకటేశు, సురేష్ ,టీడీప నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీ టీడీపీ అభ్యర్థిని కలిసిన వాల్మీకి సంఘం నాయకులు

విశాలాంధ్ర-ధర్మవరం: అనంత పురం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అంబికా లక్ష్మీ నారాయణను పార్టీ ప్రకటిం చింది. ఈ సందర్భంగా ధర్మ వరం వాల్మీకి సంఘం తరపున పూజ మొబైల్స్ సాయి, వాల్మీకి నాయకులు బోయ రవిచంద్ర, జింకల రాజన్న, నాగులయ్య, బొట్టు కృష్ణ, చిన్న వీరప్ప, మహేష్, చీమల రామాంజి లు అనంతపూర్ నుండి మామిళ్ళ పల్లి టోల్గేట్ దగ్గర అంబికా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పట్టణ వాల్మీకుల సమస్యలను వారి దృష్టికి తీసుకొని వచ్చారు. వాల్మీకుల సమస్యల పరిష్కారానికై తాను అందరికీ న్యాయం చేస్తానని అంబికా లక్ష్మీనారాయణ వాల్మీకి నాయకులకు హామీ ఇచ్చారు.

ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-పెనుకొండ: పట్ట ణానికి సమీ పానగల త్రిపుర రిసార్ట్ నందు ఆదివారం బహు జన చైతన్య వేదిక వ్యవస్థాప కులు న్యాయవాది శివరామ కృష్ణ ఆధ్వర్యంలో సమావేశమై బహు జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు ద్వారా 2024 సాధారణ ఎన్నికల్లో సమర్థ వంతమైన ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్ను కోవడంలో భాగస్వామ్యం చేయాలని ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్ర చేయాలని బహుజన చైతన్య వేదిక కమిటీ నిర్ణయించడం జరిగినది. ఈ సమావేశం నందు వెంకటే శ్వర్లుబాబు రవికుమార్, రామాంజినప్ప, ఈశ్వర్, నాగ రాజు నరసింహులు, నరసింహులు, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఈ నెల నాలుగున సత్యకుమార్ రాకను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల నాలుగవ తేదీన టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ ధర్మవరముకి రానున్నారని, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకి న్యాయం జరగలేదని, అన్ని వర్గాల వారికి సమన్యాయం కేవలం ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ చేయగలిగే సత్తా ఉందని తెలిపారు. ఇప్పటికే నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించామని, ప్రతి ఒక్కరూ కూడా సత్యకుమార్ కు మద్దతు ఇచ్చి వారిని మెజారిటీతో గెలిపించుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉందని వారు తెలిపారు. కేవలం 40 రోజులు మాత్రమే సమయం ఉందని ఇప్పటినుంచి క్షేత్రస్థాయికి వెళ్లాలని శ్రీరామ్ సూచించారు. ధర్మవరం పేరు ఢిల్లీ వీధిలో వినిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అభ్యర్థి

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణం లోని ఈడిగ, గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ స్వామి దేవస్థానం నందు పూజా కార్య క్రమంలో పెనుకొండ నియోజ కవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గోరంట్ల మండల టీడీపీ నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ నిమ్మల చంద్ర శేఖర్,మండల కన్వీనర్ సోమ శేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

30 కుటుంబాల వారు వైసీపీ చేరిక

విశాలాంధ్ర-తనకల్లు: మండల పరిధిలోని టీ. సదుం గ్రామ సర్పంచ్ భర్త చిన్నపరెడ్డి, గౌస్ పీర్ ఉప సర్పంచ్ నజీర్ ఆధ్వర్యంలో ఆదివారంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహమ్మద్ అధ్వర్యంలో టీ. సదుం గ్రామానికి చెందిన 30 కుటుంబలు వైసీపీలోకి చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో రియాజ్ ఖాన్, రకంతుల్లా, ఖాలందర్, ఖలేజా, మస్తాన్, ఖాసీమ్ పీరా, అబ్బాష్ , ఖాసీం, ఇంతియాజ్, సాదిక్ ఖాలందర్, బాబా, నూర్, ఖాజా, భాషీర్, మాబు, ఆరీఫ్, వాసిమ్, ఖాదర్ వలి, షేక్షా, నాసరుద్దిన్, ముబారక్, బాబ్జాన్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధు సూదన్ రెడ్డి, ఏం శేఖర్ రెడ్డి, అధిశేషురెడ్డి, రెడ్డిపీరా, స్థానిక వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 25వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శివానగర్లో గల బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 25 వ వార్షికోత్సవ వేడుకలు కరెస్పాండెంట్ సీవీ శేషు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంఈఓ గోపాల్ నాయక్, జబర్దస్త్ నెమలి రాజు పాల్గొని సంబరాల్లో ఒక కొత్త ఊపును అందించారు. ఈ సిల్వర్ జూబ్లీ కార్య క్రమం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య నడిచిన వైనం అందరిని ఆకట్టుకుంది. 5000 మంది తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొని కనులు విందుగా వేడుకలను వీక్షించారు. పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు నిర్వహించిన 35 డాన్స్ ప్రోగ్రాం అందరినీ ఆకట్టుకుంది. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, బోధనేతర సిబ్బందికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెమో అందజేశారు. తదుపరి ప్రస్తుత 500 మంది విద్యార్థులకు, పూర్వ విద్యార్థులు 500 మందికి గోల్డ్ మెడల్స్ అండ్ సిల్వర్ మెడల్స్ ను సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులు, కరెస్పాండెంట్ సిబి శేషు మాట్లాడుతూ చదువు అనేది లక్ష్యంతో ముందుకు వెళ్ళినప్పుడే భవిష్యత్తులో బంగారు బాట వేసే అవకాశం ఉందని తెలిపారు. ఇష్టపడి కష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యంతో ముందుకు విద్యార్థులు వెళ్లాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఉన్నత స్థాయి కు చేర్చేందుకు అహర్నిశలు కృషి చేయాలని, విద్యార్థులు తల్లిదండ్రులు పడుతున్నటువంటి కష్టాలను గుర్తిరిగి, చదువులో మంచి సాధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మైనారిటీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను : పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గంలోని మైనారిటీ సోదరులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులతో సమావేశాన్ని నిర్వ హించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా సత్యకుమారును మంచి మెజారిటీతో గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని తెలిపారు. అదేవిధంగా ఈనెల నాలుగవ తేదీన ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ రాకను విజయవంతం చేయాలని తెలిపారు. ముస్లిం మైనారిటీ నాయకులకు, కార్యకర్తలకు వారు దిశా నిర్దేశములు తెలియజేశారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి ముస్లిం మైనారిటీ కుటుంబానికి సమస్యలు పరిష్కరించే విధంగా సత్యకుమారుతో కలిసి నడుస్తానని తెలిపారు. బిజెపి కుల మతాలకు అతీతంగా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని తెలిపారు. ధర్మవరం నియో జకవర్గంలో ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న సత్య కుమార్ ను ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులు ఆశీర్వదించాలని తెలిపారు.

అసత్య ప్రచారాలను సోషల్ మీడియాలో తిప్పి కొట్టండి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గ సోషల్ మీడియా సమావేశం ఆదివారం వైయస్ఆర్సీపీ కార్యాలయం నందు మంత్రి ఉషాశ్రీచరణ్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులతో ఆత్మీయ సమావేశంను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు , నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వి.ఉషాశ్రీచరణ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలనే లక్ష్యంగా ప్రజలకు నిరంతరం సంక్షేమ పథకాలు అందిస్తున్న మన సీఎం జగన్మోహన్ రెడ్డిపై ఎల్లో పచ్చ మీడియా అసత్య ప్రచారాలు చేస్తోంది.కావున ప్రతి ఒక్కరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా ఎల్లో పచ్చ మీడియా అసత్య ప్రచారాలను సోషల్ మీడియాలో తిప్పికొడుతూ రానున్న ఎన్నికల్లో మన పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేస్తూ మళ్లీ సీఎంగా మన జగన్మోహన్ రెడ్డి నే చేసుకుందాం అని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి సోషల్ మీడియా మిత్రులు పాల్గొన్నారు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బ్రెయిన్ యోగాతో విద్యార్థులకు ఎంతో ఉపయోగం : బ్రెయిన్ యోగ గురువు

విశాలాంధ్ర-ధర్మవరం: బ్రెయిన్ యోగాతో విద్యార్థులకు ఎంతో ఉపయోగం కలదని యోగా గురువు శ్రీధర్ గురూజీ బ్రెయిన్ యోగ గురువు శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య కొత్త సత్రములో గ్లోబల్ బ్రెయిన్ యోగ శిక్షణా తరగతులను రెండు రోజులపాటు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ ఈ బ్రెయిన్ యోగ వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందని, మెదడు చురుకుగా పనిచేస్తుందని, చదివిన ప్రతి విషయము కచ్చితంగా గుర్తుండేలా చేస్తుందని తెలిపారు. విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాయాలన్న, చక్కటి ఏకాగ్రత కూడా ఉంటుందని తెలిపారు. అపారమైన జ్ఞాపకశక్తి మొదలుపెట్టిన పనిని చక్కగా పూర్తి చేయడం అలవాటు ఉందని తెలిపారు. కళ్ళు మూసుకొని రాయడం, చదవడం అభ్యసన జరుగుతుందని తెలిపారు. ఉన్నదానితో తృప్తి చెందడం, ఓర్పు సహనముతో ఉండడం, చక్కటి శారీరక రక్షణ వ్యవస్థ, దేనినైనా ఎదుర్కొనగలిగే సామర్థ్యం ఉంటుందని తెలిపారు. చక్కటి క్రమ శిక్షణతో పాటు పరీక్షలలో చక్కటి మార్కులు తెచ్చుకునే అవకాశం ఉంటుందని, అందరితో చక్కటి సంబంధ బాంధవ్యాలు కూడా ఉంటాయని, డబ్బు కానీ, వనరులు గాని స్వయంగా ఉపయోగించుకునేలా అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ వీకే సుంకు హరిప్రసాద్, గొర్రె వెంకటేశ, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా, వైద్యం సమాజాభివృద్ధికి రెండు కళ్ళు

విశాలాంధ్ర - హిందూపురం: పట్టణంలోని చిన్నగుడంపల్లిలో నెలకొల్పిన ఉషోదయ విద్యా సంస్థల మొదటి వార్షికోత్సవం వాల్మీకి భవన్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి గంగప్ప హాజరై మాట్లాడుతూ, వైద్యరంగంలో దశాబ్ద కాలంగా సేవలు అందిస్తూ, మరొకవైపు రెండు విద్యాసంస్థల్లో నిర్వహించడం అభినందించదగ్గ విషయమని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డిని కొనియాడారు. విద్య వైద్యం రెండు సమాజాభివృద్ధికి కీలకమని తెలియజేశారు. కళాకారుడిగా తనదైన శైలిలో విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. విశ్రాంత ఉపాధ్యాయులు అంజన రెడ్డి, ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, డాక్టర్ కిరణ్ మై రెడ్డి, ఆలమీన్ కరస్పాండెంట్ రియాజ్, వేణు విద్య విహార కరస్పాండెంట్ వేణుగోపాల్ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యా విధానంలో నూతనలో పోకడలు విద్యార్థులు అందిపుచ్చుకోవాలని, విలువలతో కూడిన విద్యా శిక్షణా, క్రమశిక్షణ అందిస్తున్నటువంటి యాజమాన్యాన్ని అభినందించారు. వైద్య రంగంలో ఉన్నప్పటికీ అన్ని దానాల్లోకెల్లా విద్యా దానం గొప్పదని భావించి పట్టణం లోని పైపు లైన్ రోడ్ నందు చిన్న గుడ్డం పల్లిలో రెండు విద్యాసంస్థలు నెలకొల్పి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, క్రమ శిక్షణతో కూడిన విద్యను విద్యార్థుల్లో నైపుణ్యాలను గుర్తించి ఉన్నతంగా తీర్చిదిద్దడంలో మా ఉపాధ్యాయుల పాత్ర మరువలేని దన్నారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏవో అరుణ, నాగరాజారెడ్డి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రాణం ఉన్నంత వరకు నియోజకవర్గ ప్రజలకు తోడుగా ఉంటాను..

విశాలాంధ్ర-ధర్మవరం: తన ప్రాణం ఉన్నంత వరకు, అధికారం ఉన్న, లేకున్నా, ధర్మవరం నియోజకవర్గ ప్రజల కోసమే అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారంపై నిరంతరం పోరాటం చేస్తానని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట సూర్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా గోనుగుంట్ల సూర్యనారాయణ వ్యక్తిగత కార్యాలయంలో నియోజకవర్గంలోని ముఖ్యమైన నాయకులు, కార్యకర్తలతో వారు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం గోనుగుంట్ల సూర్యనారాయణ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరి ఆశీస్సులతో బరిలో నిలబడతానని, అధిష్టానానికి అన్ని వివరించా నాని వారు తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న వెన్నుపోటు రాజకీయాల గురించి, వారి కుమ్మక్కు రాజకీయాలు గురించి అధిష్టానం పునరాలోచిస్తుందని, ఆశిస్తున్న లేని పక్షంలో, ధర్మవరంలో ప్రజల కార్యకర్తల అభిష్టం మేరకు ఎన్నికల బరిలో ఉంటానని వారు స్పష్టం చేశారు. ప్రజలందరి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచి తీరుతానని ఏ పార్టీలో ఉన్న ,ఆ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని వారు తెలిపారు. ధర్మవరంలో అభివృద్ధి నినాదంతో వెళ్ళానే కానీ, ఏనాడు వెన్నుపోటు, కుట్ర, ఫ్యాక్షన్ రాజకీయాలు చేయలేదని తెలిపారు. వైసీపీ అభ్యర్థిని ఓడిస్తానని వారు సవాల్ విసిరారు. తాను అభివృద్ధి చేసిన వాటిని ప్రజలు గుర్తు పెట్టుకున్నారని, ప్రజలంతా నా వెంటే ఉన్నారని వారు తెలియజేశారు. నాకు ప్రతిసారి పోటు వేయాలని చూస్తున్న పడమటల పతనానికి నాంది వేయాలని సూరన్నగా నా మంచితనం వదిలేసి ముళ్ళను ముల్లుతోనే తీయాలని అందుకే రాప్తాడులో కూడా మనమేంటో చూపియ్యాలని వారు కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గము నుండి నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైద్య వృత్తిలో శిక్షణ పొందడం ఎంతో ఉపయోగం

విశాలాంధ్ర-ధర్మవరం: వైద్య వృత్తిలో శిక్షణ పొందడం వైద్యులకే ఎంతో ఉపయోగమని, ఈ శిక్షణ వల్ల ఎంతోమంది రోగు లకు మరింత ప్రాణాన్ని ఇస్తుందని స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీ తెలిపారు. ఈ సందర్భంగా స్పందన హాస్పిటల్లో వైద్యురాలిగా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ సోనియా అడ్వాన్స్ లాపరోస్కోపీ అండ్ ఇస్టిరోస్కోపీ ఆపరేషన్లలో ఐదవ సారి శిక్షణ పొంది ఫెలోషిప్ తో తిరిగి ధర్మారానికి వస్తున్న సందర్భంగా బషీర్ తో పాటు హాస్పిటల్ వైద్యులు సిబ్బంది అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. స్పందనలో కానుపులు సిజరిన్ ఆపరేషన్లు, విరిగిన ఎముకల ఆపరేషన్లు, కిడ్నీలో రాళ్ల ఆపరేషన్లు, హెర్నియా అపెండిక్స్ ఆపరేషన్లు,పురిటి పిల్లలు, చిన్న పిల్లల జ్వరములు మొదలైన వాటికి అర్హులైన వారందరికీ కూడా ఉచితంగా చేయబడునని వారు ప్రకటించారు.

వైసీపీలో చేరిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-కదిరి: నల్లచెరువు మండలం సంజీవ పల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కుసుమాకర్ చౌదరి, మధుసూదన్ చౌదరి, తలుపుల మండలం శివతో పాటు పలువురు టీడీపీ వీడి వైకాపాల చేరారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమంతో పాటు చేసిన అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపునిస్తామన్నారు. నేడు సీఎం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి హెూదాలో కదిరికి విచ్చేస్తున్నారని తాలూకా పరిధిలోని అన్ని మండలాల గ్రామ ప్రజలు వైకాపా నాయకులు కార్యకర్తలు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. సిసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మండ్యం, రవికుమార్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఓణీల వేడుకలో కాంగ్రెస్ అభ్యర్థి సుధాకర్

విశాలాంధ్ర-రోళ్ల: రోళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్.గౌడప్ప స్వ గ్రామం మల్లసంద్ర గ్రామంలో ఆయన సోద రుడు రెడ్డప్ప, సోదరి అమ్మాజక్కల కుమార్తెల ఓణీల వేడుకల్లో మడకశిర మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరికెర సుధాకర్ పాల్గొని రమ్య, భవ్య లను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గుడిబండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగరాజు, అగలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లోకేష్,గుర్రపుకొండ సీనియర్ నాయకులు మీసాల చౌడప్ప,మడకశిర పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామాంజనేయులు, అవినకుంట సతీష్,బాలరాజు,మాజీ సర్పంచ్ నాగరాజు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అశ్వ వాహనంపై నారసింహుడు

విశాలాంధ్ర-కదిరి: నవ నారసింహ క్షేత్రాల్లో ఒక్కటైనా శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నారసింహుడు అశ్వ వాహనం ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఆది వారం యాగ శాలలో పూజా కైంకర్యాలు చేసిన అనంతరం ఖాద్రీశుని ప్రత్యేకంగా అలంకరణ చేసిన పల్లకిలో ఉంచి ఆలయ ప్రధాన అర్చకులు ఏవి.నరసింహచా ర్యులు, పార్థసారదిచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అశ్వ వాహనంపై విహరిస్తూ తిరుమాడ వీధులలో విహరించిగా భక్తులు భక్తి శ్రద్ధలతో భజనలు చేస్తూ కాయ కర్పూరం అందచేసి మొక్కులు తీర్చుకొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కాల క్షేమం కోసం పగలు రాత్రి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో ఆకట్టుకుంటున్నాయి. భక్తులకు ఎటువంటి సౌకర్యాలు కలగకుండా డిఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ ఉప కమిషనర్ వెండిదండి శ్రీ నివాసరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీకి గుడ్ బై చెప్పిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కదిరి: మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాష ఆదివారం టీడీపీ రాజీనామా చేశారు అనంతరం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయుడానికి గతంలో టిడిపిలో చేరానని ఆ పార్టీలో అన్ని విధాలుగా అవమానాలు తప్ప తగిన గుర్తింపు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మైనారిటీలకు అవమానాలు తప్ప అధికారమివ్వని టిడిపిలో కొనసాగలేక రాజీనామా చేయాల్సి వచ్చింద న్నారు. మంత్రి పదవితో పాటు తగిన గుర్తింపును ఇస్తామని చంద్రబాబు మాట తప్పారని తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు గాని బహిరంగ సభకు కానీ కనీస సమాచారం ఇవ్వలేదన్నారు. నాకు అవకాశం ఇచ్చి అసెంబ్లీకి పంపిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఎప్పటికీ కృతజ్ఞుడనని నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 01, ఏప్రిల్ 2024

బీజేపీతో జతకట్టింది ఓట్లు నష్టపోయేందుకే..

- జిల్లాలో టీడీపీ జెండా మోసిన వారిని తొక్కేసి టికెట్లు అమ్ముకునేందుకే రెడ్‌బుక్
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వ్యాఖ్య

విశాలాంధ్ర-రాప్తాడు: రాప్తాడులో చంద్రబాబు ప్రజాగళం మీటింగ్‌కు జనాలే లేకపోగా, పేపరులో రాసుకుంది చదువుకుంటూ పోయారు తప్ప ఒక మాజీ సీఎం స్థాయికి తగ్గట్టు మాట్లాడలేదని, బీజేపీతో జతకట్టింది ఓట్లు నష్టపోయేం దుకేనని, రాప్తాడు సిద్ధం సభ కొట్టిన దెబ్బకు టీడీపీ విలవిలలాడిందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యానించారు. నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. సీట్లు ఇచ్చేందుకు రూ.2 వేల కోట్లు వసూళ్లు చేసుకుని బిజెపి పెద్దలతో కేసులు మాఫీ చేసుకోవాలన్నదే చంద్రబాబు ఎత్తుగడ అన్నారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో జగనన్న వెంట జన సునామీ నడుస్తోందన్నారు. వచ్చే ఎన్నికలలో జగన్‌ను మళ్లీ సీఎంను చేసేందుకు తామంతా సంసిద్ధంగా ఉన్నట్లు ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారన్నారు. ప్రజలకు మంచి చేసి ఓట్లు అడిగే పరిస్థితి చంద్రబాబుకు లేకపోగా, ఇటీవల రాప్తాడు మీటింగ్‌లో అపద్ధాలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 14 ఏళ్లు సీఎంగా చంద్రబాబు, పరిటాల కుటుంబం 25 ఏళ్లపాటు మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా ఉండి చేయలేని అభివృద్ధిని తాము చేసి చూపించామన్నారు. 3 వేలమందిపై తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కేసులు పెట్టించాడని పరిటాల సునీత మాట్లాడుతోందని, తాను 30 కేసులు ఎక్కడైనా అక్రమంగా పెట్టినట్లు చూపిస్తే ప్రజాకోర్టులో తేల్చుకుందామన్నారు. ఆమె ప్రచారంలోనూ కేవలం ప్రజలను రెచ్చగెడుతూ వర్గాలుగా విభజించి లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. ప్రశాంతమైన వాతావరణాన్ని భగ్నం చేసేందుకు వాలంటీర్లపైన, వైసీపీ నాయకులపైన అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. అనంతపురం జిల్లాలో ఎన్నడూ పార్టీ జెండా మోయనివారికి వారికి టికెట్లు వచ్చి రూ.వందల కోట్లు వసూళ్లు చేశారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు చివరి దశలో అనంతపురం జిల్లాలో టీడీపీకి చెడ్డపేరు తెస్తున్నారని భావిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ప్రజాబలంతో గెలవలేమని తెలిసే నిమ్మగడ్డ ప్రసాద్ అధ్యక్షతన ఉన్న సంస్థతో పదేపదే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి వలంటీర్లు పింఛన్లు పంచకుండా అడ్డుకున్నారన్నారు. వలంటీర్ల నిబద్ధతను ఎన్నికల కమిషన్ గుర్తించాలన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేస్తామని రాప్తాడు సభలో చంద్రబాబు చెప్పారని, హంద్రినివా నుంచి పేరూరు డ్యాంకు నీళ్లివ్వాలనే ఆలోచన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిదేనన్నారు. పైసా ఖర్చు లేకుండా నీళ్లు తీసుకురావచ్చని సలహా ఇస్తే సునీత ఎద్దేవా చేసిందని, అలాంటి వ్యక్తి నేడు దేవరకొండ ప్రాజెక్ట్ పూర్తి చేస్తామనడం హాస్యాస్పదమన్నారు. జాకీ కంపెనీకి రూ. 250 కోట్లు దోచిపెట్టేందుకు చంద్రబాబు ప్రయత్నించాడని, ఆయన హయాంలోనే అది సేలంకు తరలిపోయిందన్నారు. మీరు మాట్లాడిన అప్రజాస్వామిక విధానాలు, టికెట్లు ఇచ్చిన విధానం బట్టే ఇప్పటికే జిల్లాలో 10 సీట్లు కోల్పోయారని. జిల్లాలో ప్రభాకర్ చౌదరి, ఉమా మహేశ్వరనాయుడు, జితేంద్ర గౌడు, పరిటాల శ్రీరామ్, నిమ్మల కిష్టప్ప పేర్లు రెడ్ బుక్కులో రాసుకున్నట్లు న్నారన్నారు. జిల్లాలో టీడీపీ జెండాను మోసి పార్టీని అభివృద్ధి చేసిన వారిని తొక్కేసి టికెట్లు అమ్ముకునేందుకే రెడ్‌బుక్ రాస్తున్నట్లు అర్థమవుతోందన్నారు. ఓటరు జాబితా గురించి పరిటాల సునీత మాట్లాడడం అనైతికమన్నారు. టిప్పర్ డ్రైవర్ అని శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థిని ఎద్దేవాచేస్తూ మాట్లాడడం సబబు కాదని, ఆయా సామాజిక వర్గాల్లో చైతన్యం ఉన్న వారిని, విద్యావంతులను గుర్తించి అవకాశం కేవలం పెత్తందారులు, పారిశ్రామిక వేత్తలు, డబ్బులు మూటలు తెచ్చేవారికి సీట్లు ఇవ్వాలనేది కేవలం చంద్రబాబు విధానమేనన్నారు.

ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి

విశాలాంధ్ర - అగళి : ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని బెంగళూరులోనే నెలకొకసారి స్పందన కార్యక్రమాన్ని చేపట్టి మా ప్రాంతాల వాసుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని మడకశిర వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులో మడకశిర నియోజకవర్గం ప్రాంత వాసుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తాను పేద కుటుంబం నుంచి వచ్చానని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మడకశిర నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి గా పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని ఓటర్లు తనకు ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే మడకశిర నియోజకవర్గానికి హంద్రీనీవా కాలువ ద్వారా సాగునీరు అందించి మడకశిర ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియో జకవర్గ పార్టీ పరిశీలకులు పోకుల అశోక్ కుమార్ మాజీ మంత్రి హెచ్ బి నరసే గౌడ్ మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ నళిని రంగేగౌడ్ ఆలుకూరు కాంతా రాజు, జడ్పిటిసి అనంతరాజు, జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్, రాష్ట్ర కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి, కన్వీనర్ నరసింహ రెడ్డినాయకులు డా.శివప్రసాద్ నటరాజ్ మడకశిర నియోజకవర్గంలోని అన్ని మండలాల వైసీపీ కన్వీనర్లు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి

విశాలాంధ్ర-రాప్తాడు (రామగిరి): చంద్రబాబుతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు అన్నారు. ఆదివారం రామగిరి మండలం నసనకోట గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. పరిటాల సునీతను ఎమ్మెల్యేగా గెలిపించుకుని చంద్రబాబును సీఎం చేద్దామని పిలుపునిచ్చారు. మండల ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, మాజీ ఎంపీపీ పరంధామ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు, ఎంపీటీసీ శ్రీనివాసులు, బీసీ సెల్ కార్యదర్శి చిత్తరంజన పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సవితమ్మ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణం లోని పుల్లేరు రోడ్డులో సంచార జాతులు గుడిసెలు వేసుకొని గత కొన్ని ఏళ్ల గా జీవనం సాగిస్తున్నారు, అయితే అంజనప్ప రామక్క భార్య భర్తలు ఇద్దరూ గుడిసెలో నివసించేవారు,శనివారం రాత్రి అనుకోని విధంగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో అగ్నిప్రమాదం జరగగా పూర్తి గా గుడిసె కాలిపోయినది, కుమార్తె పెళ్లి కోసం దాచుకున్న, నగదు, బంగారం, ఇంట్లో ఉన్న టీవీ, సైకిల్ బీరువాలోని, వస్తువులు బట్టలు సామాగ్రి అంతా కాలి పోయాయి, దీంతో విషయం తెలుసుకున్న టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ నాయకులతో కలిసి అక్కడికి వెళ్లి సంఘటనపై తెలుసుకొని పరామర్శించారు. బాధితులకు ఆర్థిక సహాయం అందజేశారు, అదేవిధంగా మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్‌తో పాటు మాజీ ఎంపీటీసీ నిమ్మల యువ శేఖర్ లు ఆర్థిక సాయం అందించారు, అలాగే అధైర్య పడకండి, అండగా ఉంటామని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మీకు పక్కా ఇల్లు నిర్మిస్తామని పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ భరోసా కల్పించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్లను విధులకు దూరం పెట్టడం అన్యాయమే



విశాలాంధ్ర-పుట్టపర్తి : ప్రభు త్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న వాలం టీర్లను ఎన్నికల కోడ్ నెపంతో విధులకు దూరంగా పెట్టడం అన్యాయమని పుట్టపర్తి శాసన సభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ ద్వారా గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం తెచ్చిన ఘనత జగన్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీనే వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేసే వాలంటీర్లను చంద్రబాబు సిటిజన్ ఫర్ డెమోక్రసీ పేరిట నిమ్మగడ్డ రమేష్ ఎన్నికల కమిషనర్ వద్ద వాలంటీర్ల పై ఫిర్యాదు చేయడం వల్ల వారిని ఎన్నికల సమయంలో దూరం వుంచారన్నారు. దీంతో పెన్షన్లు తీసుకునే వృద్ధులు వికలాంగులు సచివాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి నెలకొందన్నారు. అలాగే ఒక సాధారణ టిప్పర్ డ్రైవర్ ను సింగనమల వైసీపీ అభ్యర్థిగా ప్రకటించడంతో జీర్ణించుకోలేని చంద్రబాబు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. సాధారణ కూలీలు, డ్రైవర్లు ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు కాదా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల కోసం జనసేన ను పావుల వాడు కుంటున్నాడని, సొంత మామకే వెన్నుపోటు పొడిచిన వ్యక్తి పవన్ కు ద్రోహం చేస్తాడనిలంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ పట్టణ కన్వీనర్లు రంగారెడ్డి, గంగాద్రి నాయకులు నర్సారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మాధవరెడ్డి, కౌన్సిలర్ సూర్య గౌడ్ పాల్గొన్నారు.

పార్టీ మారే ప్రసక్తే లేదు : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: పార్టీ మారే ప్రసక్తే లేదని కార్యకర్తల అభిప్రాయం మేరకే నడుచుకుంటానని, వారు కష్టాలలో వెంట ఉన్నారని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని కమ్మ భవన్ లో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి వేలాదిగా జనం తరలివచ్చారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా రాజకీయంగా ప్రయాణం చేశామని, ప్రయాణంలో భాగంగా ఆత్మీయుల కలయికలు ఏర్పాటు చేద్దామని పిలుపు ఇవ్వడంతో ,స్వచ్ఛందంగా తరలివచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని అందరి అభిప్రాయాలు తీసుకుంటామన్నారు. పార్టీ మారాలంటే ఎప్పుడో మారవచ్చు ఏతప్పు ఎక్కడ చేయలేదు, ఆస్తులు అమ్ముకొని రాజకీయం చేసాం ఎట్టి పరిస్థితుల్లో పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. కార్యకర్తల అభిప్రాయం ప్రకారం నడుచుకుంటామని, వారు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయమంటే చేస్తామన్నారు కష్టాలలో నష్టాల్లో ఉన్నటువంటి వారే బంధువులని ఒక ప్రశ్నకు సమాధానం గా చెప్పారు. నిన్నటి వరకు రాజ్యసభకు పంపిస్తామని అనేక ఆఫర్లు వచ్చాయని, అధినాయకుని మీద నమ్మకం ఉందని, కార్యకర్తలు సంయమనం పాటించాలని పేర్కొన్నారు. ప్రజలకు జవాబుదారీగా పనిచేశానని రాయలసీమలో ముఠా తగాదాలు ఆపాలని సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తిగా ఫ్యాక్షనిజం రూపుమాపడానికి కృషి చేశానన్నారు. పార్టీలో ఉన్నా లేకపోయినా ఈ ఊరు బాగుపడాలని కృషి చేశానని, నాకు ఎవరితో శత్రుత్వం లేదని అన్ని పార్టీల నాయకులు ఫోన్ చేసి మీకు అన్యాయం జరిగిందని, పేర్కొన్నారని, తప్పును...తప్పు అని చెప్పే వ్యక్తిత్వం నాదని, గన్ మెన్ లేకుండా రాష్ట్రమంతటా పర్యటించగల ధైర్యం ఉందన్నారు. నాలాంటి వాడు శాసనసభ్యుడు అయితే పార్టీకి అవసరమని చంద్రబాబుకు గుర్తు చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, మాజీ కార్పొరేటర్ లు, డివిజన్ అధ్యక్షులు, వివిధ సాధికారిక కమిటీ నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

ఎన్ని కూటములు కట్టిన వైసీపీదే విజయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: రాష్ట్రంలో ఎన్ని కూటములు కట్టిన వైసీపీదే విజయం అని కొట్టపర్తి ఎమ్మెల్యే డి. శ్రీధర్ రెడ్డి, హిందూపురం పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి బోయ శాంతమ్మ తెలిపారు. కొత్త చెరువులో ఆదివారం వైసీపీ పార్టీలో పలువురు చేరుతున్నందున నాగుల కణం వద్ద నుండి వందలాదిమంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు బైకు ర్యాలీ నిర్వహించారు. ధర్మవరం రోడ్డు ఎస్ఎల్వీ ఫంక్షన్ హాల్ వరకు అభ్యర్థులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫంక్షనాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా పుట్టపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశామన్నారు. సత్యసాయి జిల్లాగా ఈ ప్రాంతాన్ని ఏర్పాటు చేయడంలో తమ వంతు కృషి చేశామన్నారు. హంద్రీనీవా ద్వారా నియోజకవర్గం లోనే 193 చెరువులని నింపడానికి నిధులు కూడా మంజూరు కావడంతో పనులు కూడా జరుగుతున్నాయి అన్నారు. కులాలకు, మతాలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం జరిగిందన్నారు. చేసిన అభివృద్ధి పనులే తమను గెలిపిస్తా అన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదన్నారు. పల్లె రఘునాథ్ రెడ్డి తన ఆస్తులని కాపాడుకోవడానికి పదవుల కోసం ప్రాకులాడుతున్నారన్నారు. మళ్ళీ అధికారంలోకి వస్తే ఎలాంటి అభివృద్ధి పనులు జరగవు అన్నారు. కొత్త చెరువులో 750 మందికి ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు. పింఛన్లు వారి ఇంటి వద్దకే వాళ్ళ వాలంటరీలు అందజేస్తున్నారు అన్నారు. వేణుగోపాల ,నరేష్, ఆకుల శ్రీనివాసులు, పరమేశు, వేణుగోపాల్, ఆకుల జై చంద్ర, సంజీవప్ప, గోపాల్ ,మారెప్ప, ఆలకుంట పెద్దన్న, సూరి ,లక్ష్మన్న, శివారెడ్డి, అంజి, చిరంజీవి, శ్రీనివాసులు, నాగరాజు , సాయి, అంజి, వీరితోపాటు మిగతావారు కూడా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, జెడ్పిటిసి గంగాదేవి శంకర్ పాల్గొన్నారు.

ఏఫ్ ఎకాలజీ యాప్‌ను ప్రారంభం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: సహజ వ్యవసాయ పద్దతులను తెలుసుకునేందుకు లండన్ కింగ్స్ కాలేజీ పూర్వ విద్యార్థులు ఆదివారం నాడు అనంతపురం జిల్లాకు విచ్చేశారు. ఎఎఫ్ ఎకాలజీ వారి ఆధ్వర్యంలో రాప్తాడు మండలంలోని రామినేపల్లి గ్రామంలో పర్యటించారు. 'సమాజానికి తిరిగివ్వాలి' అన్న లక్ష్యంతో ఈ విద్యార్థులు ఇక్కడికి వచ్చి సహజ వ్యవసాయ పద్దతులను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా రామినేపల్లి గ్రామానికి చెంది రైతు మందా ఆంజినేయులు , కృష్ణమ్మలు ఘన జీవామృతం తయారీ విధానాన్ని చేసి చూపించారు. దీన్ని మొక్కలు ఏ రకంగా వినియోగించాలన్నది చేసి చూపించారు. ఈ కార్యక్రమం ముగిసిన తరువాత ఎఎఫ్ ఎకాలజీ కేంద్రంలో సహజ వ్యవసాయ పద్దతుల్లో వ్యవసాయం చేస్తున్న 15 మంది రైతులతో సమావేశమయ్యారు. వారు అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు.

సహజ వ్యవసాయ పద్ధతుల యాప్–ఆవిష్కరణ: సహజ వ్యవసాయ పద్దతులను తెలియజేసే విధంగా రూపొందించిన యాప్‌ను ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టరు వై.వి.మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఎఎఫ్ ఎకాలజీ కేంద్రంలో దీన్ని ఆవిష్కరించారు. లండన్ కింగ్స్ పూర్వ విద్యార్థుల సమక్షంలో దీన్ని ఆవిష్కరించారు. సస్టైనబుల్ అగ్రికల్చర్ ప్రాజెక్టు కో ఆర్డినేటరు అమర రుద్రయ్య, సిఎన్ఎఫ్ ప్రాజెక్టు కో ఆర్డినేటరు ఖలీల్ అహమ్మద్, ఈకార్యక్రమంలో హరి సాయి మీనా ఆకాశ్ పొద్దర్, తేజ త్రిబువన్ , జాకీర్ హుస్సేన్, హర్ష, అఖిల్ రవి, మీడియా కో ఆర్డినేటరు రమేష్ సుసర్ల పాల్గొన్నారు.

మీ బిడ్డగా వస్తున్నా ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

విశాలాంధ్ర-శింగనమల: నిరుపేద కుటుంబం నుంచి వచ్చి సామాన్య పార్టీ కార్యకర్తగా ఉన్న తనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా పెద్ద బాధ్యత అప్పగించారని తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఎం. వీరాంజనేయులు అన్నారు, గార్లదిన్నె మండలం ముకుందాపురం, యర్రగుంట్ల, కేకే తాండ, కొట్టాలపల్లి, కామలాపురం గ్రామాల్లో మన ఊరికి మన వీరా, కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్నోబులేసు, మాజీ ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ పామిడి వీరాంజనేయులుతో కలసి ఆయన ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. గ్రామాల్లోని పార్టీ శ్రేణులు శాలువాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ, నిరుపేదను దీవించి "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలను అందజేస్తూ అభ్యర్థించారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని వలంటీర్ల వ్యవస్థతో మన రాష్ట్రంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించి అగ్రగామిగా నిలిచిందన్నారు. సీఎం జగనన్న పై కక్షతో పేదలను ఇబ్బంది పెట్టేలా చంద్రబాబు నాయుడువ్యవహరిస్తున్నాడని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో అసెంబ్లీ స్థానానికి తనకు, ఎంపీ అభ్యర్థి గా శంకర్ నారాయణ కు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ ద్రోహి వైఎస్ జగన్

విశాలాంధ్ర-గోరంట్ల: రాయలసీమ ద్రోహి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఎన్నికల సమయంలో రాయలసీమకు ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తానని సస్యశ్యామలం చేస్తానని నమ్మబలికి నేడు ఎలాంటి రాయలసీమలో ప్రాజెక్టులు పూర్తి చేయకుండా ఓట్ల కోసం మళ్లీ రాజకీయ డ్రామాలు ఆడుతున్నాడని టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవిత ఆదివారం మధ్యాహ్నం గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు, అదేవిధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు వచ్చే అర్హత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి లేదని రాష్ట్రాన్ని మరియు అన్ని వర్గాల ప్రజలను భూస్థాపితం చేశారని ఆరోపించారు, అదేవిధంగా తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో లేపాక్షి నాలెడ్జ్ కు సంబంధించిన 8800 వేల ఎకరాలను బ్యాంకులలో తాకట్టు పెట్టి కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు, టిడిపి హయాంలోనే అన్ని వర్గాలకు రాయలసీమకు న్యాయం జరిగిందని సంపూర్ణ మద్దతు ప్రజల్లో తెలుగుదేశం పార్టీకే ఉందన్నారు, అలాగే వచ్చేది తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశం లో మండల కన్వీనర్ పులేరు సోమశేఖర్, మాజీ సర్పంచ్ కమ్మవారి పల్లి సుధాకర్ రెడ్డి, పుల్లేరు నరేష్ ,టిడిపి సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, పుత్తమ రెడ్డి, నిమ్మల శ్రీధర్ ,అశోక్, మాజీ జడ్పిటిసి వెంకట రెడ్డి,వెంకటేష్, నీల కంఠ రెడ్డి,ఋషభ దేవుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే డ్రైవర్ కావాలి : మాజీ మంత్రి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అద్వాన్న పరిస్థితిలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించాల్సిన డ్రైవర్ మనకు కావాలని ఆ డ్రైవర్ చంద్రబాబు మాత్రమేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నే కొత్తపల్లి మండలం, గంగినేపల్లి గ్రామంలో ఆమె మాట్లాడుతూ అనుభవం, బాధ్యత ఉన్న నేతగా మన కోసం చంద్రబాబు నాయుడు చేసే పోరాటంలో మనం, ప్రజలందరూ అండగా నిలవాలన్నారు. తాను డ్రైవర్ అయ్యి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తారన్నారు. జగన్ అసమర్థ, అవినీతి పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచి పోయిందని.. అన్ని రాష్ట్రాలు జెట్ స్పీడ్ తో దూసుకుపోతుంటే మన రాష్ట్రం వెనుక బడిపోయిం దన్నారు. మన సులభమైన, సౌకర్యవంతమైన ప్రయాణానికి మన చంద్రబాబు మాత్రమే సరైన డ్రైవర్ అని అభిప్రాయపడ్డారు. మహిళలూ ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణమే కాదు, మీ జీవన ప్రయాణం లోను చంద్రన్నే మీకు డ్రైవర్ గా ఉంటారన్నారు. మరోవైపు ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేసేందుకు నిధులు లేక ఆ నెపాన్ని ఎన్నికల కమిషన్ మీదకు నెట్టుతున్నారని సీఎం జగన్ పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్ల సొమ్మును సొంత కాంట్రాక్టర్లకు ఊడ్చిపెట్టారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా యుద్ధప్రాతిపదికన పింఛన్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఒకటో తారీఖున పెన్షన్లకు ఇవ్వాల్సిన డబ్బును జగన్ రెడ్డి తన అనుకూల కాంట్రాక్టర్లకు మొత్తం ఊడ్చిపెట్టాడన్నారు. దీంతో పింఛన్ల సొమ్ములు ఇవ్వడానికి నేడు ఖజానాలో సరిపడా డబ్బులు లేకుండా పోయాయన్నారు. అందుకే జగన్ రెడ్డి తన దుర్మార్గాన్ని కప్పిపెట్టుకోవడానికి ఎన్నికల కమిషన్ పైనా, నిమ్మగడ్డ రమేష్ కుమార్ పై దుష్ప్రచారానికి పాల్పడుతున్నాడని ధ్వజమెత్తారు. వాలంటీర్లను ప్రజా సేవా కార్యక్రమాలకు కాకుండా.. వారిని వైకాపా కార్యక్రమాలకు వాడుకుంటూ దుర్వినియోగం చేశారని... వాలంటీర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించే విధంగా చేసి వందల మందిని సస్పెన్షన్లకు, వారిపై క్రిమినల్ కేసుల నమోదుకు జగన్ రెడ్డి కారకుడయ్యాడన్నారు. వైసీపీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా ప్రజాసేవ మాత్రమే చేసే వాలంటీర్లను రాబోయే టీడీపీ ప్రభుత్వం కొనసాగిస్తుందని పరిటాల సునీత స్పష్టం చేశారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు...

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణం సిఎస్ఐ చర్చిలో ఆదివారం కన్నుల పండువగా ఈస్టర్ వేడుకలు జరిగాయి. గుడ్ ఫ్రైడే నాడు శిలువపై మరణించిన యేసు ప్రభువు మూడవ రోజు సమాధి నుండి భక్తులకు దర్శనమిస్తాడు. ఈ నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజాము నుంచే కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు పునరుత్థానాన్ని గుర్తు చేస్తూ పాటలు పాడారు. ఈస్టర్ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో చర్చి ఆవరణలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా రెవ యం. ప్రమీల జోసెఫ్ భక్తులకు దివ్య సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ ఇజాక్ ప్రభు తేజ, సిస్టర్ సోనీ సౌజన్య, సిఎస్ఐ చర్చ్ కార్యదర్శి షాహిన్, సహాయ కార్యదర్శి జగదీష్, ట్రెజరర్ మీనగా భాస్కర్, వీరితో పాటు రాజేశ్వరి భూషణం, లాలూ ప్రసాద్, దావీదు , కిషోర్ బాబు, స్వర్ణ సుజాత వంశి బాబు, సుధాకర్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

85 శాతం హామీలు నెరవేర్చని జగన్

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథి ఆదివారం పత్రిక మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, 2019 ఎన్నికల్లో జగన్ ఇచ్చిన హామీల్లో 85 శాతం హామీలు నెరవేర్చలేదని, నాసిరకం మద్యంతో 35 లక్షల మంది అనారోగ్యం పాలు చేశారని, మద్యపాన నిషేధం తుంగలో తొక్కాడని, నాసిరిక మద్యపానం వల్ల 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, విద్యుత్ చార్జీలు 9సార్లు పెంచి 64 వేల కోట్లు భారం మోపాడని, వ్యవసాయ మీటర్ల పేరుతో 15 వేల కోట్లు దోపిడీ చేశారన్నారు. 2.3 లక్షల మెగా డీఎస్సీ అన్నాడు కానీ మాట తప్పాడని, కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తా అన్నాడు కానీ నేటికీ ఆచరణలోకి తీసుకురాలేదనీ, ఏపీలో అక్రమ ఇసుక రవాణా తో 50 వేల కోట్లు లూటీ చేశాడని, దేశంలో ఎక్కడలేని విధంగా పెట్రోల్ డీజిల్ రేట్లు ఆంధ్రప్రదేశ్లో ఉన్నాయన్నారు. సిపిఎస్ రద్దుపై మాట తప్పాడు, అన్న క్యాంటీన్ ఎత్తేశాడు, అమ్మ ఒడిలో అన్యాయం చేశాడని, అసైన్డ్ భూములను రక్షిస్తానని హామీ ఇచ్చి దానికి విరుద్ధంగా 14 లక్షల ఎకరాలను కబ్జా చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పాట్ వాల్యుయేషన్ రెమ్యూనరేషన్‌ను వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: గత సంవత్సర 10 వ తరగతి స్పాట్ వాల్యుయేషన్ రెమ్యూనరేన్ను ఉపాధ్యాయుల కు వెంటనే చెల్లించాలని శ్రీ సత్య సాయి జిల్లా శాఖ యూ. టీ. ఎఫ్. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయ చంద్రా రెడ్డి, సుధాకర్ లు జిల్లా విద్యాశాఖధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విద్యాశాఖ అధికారులను సంప్రదించగా, వారు మాట్లాడుతూ గత సంవత్సర రెమ్యూనరేషన్ ను నిధుల కొరత వల్ల చెల్లించలేకపోవడం అనేది వాస్తవమేనని అయితే గత సంవత్సర చెల్లించాల్సిన రెమ్యూనరేషన్ మొత్తం 84 లక్షలకు గాను ఇప్పటివరకూ 75 లక్షలు చెల్లించామని, కేవలం 9 లక్షల రూపాయలు మాత్రమే బకాయి ఉన్నదని అదికూడా నిధులు విడుదల కాగానే వెంటనే చెల్లిస్తామని యూ. టీ. ఎఫ్ నాయకులకు విద్యాశాఖధికారులు తెలియచేసారు.సంవత్సరం గడచినా ప్రభుత్వం రెమ్యూనరేన్ ను చెల్లించకపోవడం సమంజసం కాదాని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖధికారులు వెంటనే స్పందించి బకాయి పడ్డ రెమ్యూనరేన్ ను వెంటనే విడుదల చేయాలని శెట్టిపి జయచంద్ర రెడ్డి, సుధాకర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.